క్లుప్తంగా

డీఆర్వోగా పద్మావతి బాధ్యతల స్వీకరణ



సాక్షి,పాడేరు: జిల్లా రెవెన్యూ అధికారిగా బి.పద్మావతి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఆర్వో లక్ష్మణమూర్తిని ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన స్థానంలో శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ న్యూక్లియర్ ప్లాంట్ భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పద్మావతిని ప్రభుత్వం నియమించింది.

వలంటీర్ రోజా సేవలు అభినందనీయం



వలంటీర్ రోజా దంపతులను సత్కరిస్తున్న అరకు అసెంబ్లీ సమన్వయకర్త మత్స్యలింగం

హుకుంపేట: వివాహమైన రోజే పెళ్లి కార్యక్రమం పూర్తయిన అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను అందించిన వలంటీర్ కిరసాని రోజా సేవలు అభినందనీయమని వైఎస్సార్‌సీపీ అరకు సమన్వయకర్త రేగం మత్స్యలింగం అన్నారు. పాటిగరువు గ్రామంలోని వలంటీర్ రోజా ఇంటికి ఆయన శనివారం వెళ్లారు. నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణలో రోజా అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం స్థానిక నాయకులు గ్రామ పెద్దలు కలిసి వధూవరులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎంపీటీసీలు కిల్లో మీనా, కిలగడ సింహాచలం, నాయకులు సాంబ, చందన పాత్రుడు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

సీలేరు:దారకొండ పంచాయతీ పెద్ద గంగవరం గ్రామంలో నిర్మిస్తున్న రోడ్డు పనులకు సర్పంచ్ నడిగొట్ల రాజు శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ రహదారి అందుబాటులో వస్తే చాలా గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు పుల్లయ్య, గ్రామ వలంటీర్ కిషోర్, వీఆర్‌పీ లింగరాజు, గోవింద్ పాల్గొన్నారు.

ఎంఈవో సూచనలు

గంగవరం : మెనూ ప్రకారం విద్యార్థులకు మ ధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎంఈవో-2 టి.మల్లేశ్వరరావు ఎండీఎం సిబ్బందిని సూచించారు. పాతరామవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన శనివారం పరిశీలించారు. పాఠశాలలోని రికార్డులను, విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

విద్యుత్‌లైన్‌కు మరమ్మతు

కొయ్యూరు: కొమ్మిక పంచాయతీ బొర్రంపేట, కొత్త బొర్రంపేటలో శుక్రవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు తెగిపోయిన విద్యుత్ తీగలను శనివారం ఆ శాఖ సిబ్బంది సరిచేశారు. గాలి వేగంగా వీచడంతో విద్యుత్ తీగలు తెగిపోయాయి. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఆయా ప్రాంతాల్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం జరగలేనట్టు పలువురు చెప్పారు. సమాచారం అందుకున్న విద్యుత్ సిబ్బంది గిరి, పెద్దబాయి దొర వెంటనే చెట్ల కొమ్మలను తొలగించి తీగలను సరిచేశారు. కామేష్, భాస్కర్, సతీష్, రంగరావులు సాయమందించారు.

గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

గంగవరం : మర్రిపాలెం, ఎల్లాపురం గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాలను శనివారం నిర్వహించారు. శిబిరాల్లో డాక్టర్ శ్వేత 98 మందికి వైద్య సేవలందించారు. పాఠశాలల విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఆరోగ్య సూత్రాలు, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. 104 డీఈసీలు పవన్‌కుమార్, మహేష్, సచివాలయ ఏఎన్ఎం అనూష, ఎంఎల్‌హెచ్‌పి జనశ్రీ ఉన్నారు.

సీజ్ చేసిన వాహనానికి 7న వేలం

సాక్షి,పాడేరు: స్థానిక అటవీశాఖ కార్యాలయంలో ఈనెల 7న మోటార్‌బైక్ వేలంపాట నిర్వహించనున్నట్టు పాడేరు డీఎఫ్‌వో కె.వినోద్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022 మే 6న 8 కిలోల శ్రీగంధం ముక్కలను అక్రమంగా తరలిస్తున్న ఏపీ 31బిక్యూ 9785నంబర్ గల బైక్ (బజాజ్ డిస్కవరీ)ను సీజ్ చేసి సంబంధిత రవాణాదారులపై కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. ఈ బైక్‌ను వేలం ద్వారా విక్రయించనున్నామని, ఆసక్తి గలవారు 9440648260 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

పల్స్ పోలియోకు సర్వం సిద్ధం



చొంపిలో ర్యాలీ నిర్వహిస్తున్న సచివాలయ , వైద్య సిబ్బంది



ముంచంగిపుట్టులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది



పెదబయలులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది



పెదవలసలో వైద్య సిబ్బంది మానవహారం



రాజేంద్రపాలెంలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది



మర్రిపాలెంలో ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ కృష్ణారెడ్డి

వైద్యుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు

అరకులోయ రూరల్: జిల్లా వ్యాప్తంగా ఆదివారం చేపట్టనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై వాడవాడలా శనివారం విస్తృత ప్రచారం చేశారు. అవగాహన ర్యాలీలు నిర్వహించారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలతో పాటు బస్టాండ్లు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేస్తున్నట్టు అధికార యంత్రాంగం తెలిపింది. ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్యులు సూచించారు. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యులు, అధికారులు కోరారు. నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో ముఖ్యమని నినాదాలు చేశారు. మండలంలోని చొంపి పంచాయతీ కేంద్రంలో సచివాలయం కార్యదర్శి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సచివాలయ సిబ్బంది మానస, భవానీ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలోని వారపు సంతలో వైద్యాధికారులు రమేష్, శిరీష, ప్రతాప్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఆరోగ్య విస్తరణ అధికారులు సుబ్రహ్మణ్యం, రామకృష్ణ పాల్గొన్నారు.

పెదబయలు: మండల కేంద్రంతో పాటు గోమంగి ప్రాంతాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. వైద్యాధికారి నిఖిల్, వైద్య సిబ్బంది సింహాచలం, వెంకటరావు, నర్సింగరావు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: పెదవలసలో వైద్యాధికారి కోమలి ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, ఎంపీహెచ్‌ఈఓ బాలరాజు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొయ్యూరు: రాజేంద్రపాలెంలో వైద్యులు మనోజ్ఞ, సీహెచ్‌వో.ప్రశాంత్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.మండలంలోని మొత్తం 75చోట్ల పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరం: మర్రిపాలెంతో పాటు పలు ప్రాంతాల్లో వైద్యాధికారి భావన, వైద్యులు శ్వేత, సాయిరతన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి , నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండల కేంద్రంతో పాటు కూటూరు తదితర ప్రాంతాల్లో డాక్టర్లు సునీల్‌కుమార్, రాజీవ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. మండల పరిధిలో 45 కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయనున్నట్టు వారు చెప్పారు. హెల్త్ సూపర్‌వైజర్ డీ శ్రీనివాస్, ఎంపీహెచ్‌ఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలో వైద్యులు వై.హరికృష్ణ, రాణి శిరీషా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌వో శంకుతల, హెచ్‌వీ సత్యవతి, ఎల్‌డీసీ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు..

వై.రామవరం: పనసలపాలెంలో వైద్యాధికారి నరేంద్ర ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: లాగరాయి, జడ్డంగి, రాజవొమ్మంగి పీహెచ్‌సీల పరిధిలో వైద్యాధికారులు యామినిప్రియ, నాగార్జున, సుష్మా ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



పనసలపాలెంలో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి నరేంద్ర



మారేడుమిల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



జడ్డంగిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



నెల్లిపాకలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఎటపాక: నెల్లిపాక, గౌరిదేవిపేట, లక్ష్మీపురం పీహెచ్‌సీల పరిధిలో వైద్యులు ప్రత్యూష్, దేవినాగ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టాలి



ఉప్పలపాడులో స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కుల మతాలకు అతీతంగా జరుగుతున్న సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టాలని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని మట్లపాడు పంచాయతీలోని ఉప్పలపాడు, మట్లపాడు, బడదాం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వల్ల చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూడా ఆయా పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. మరిన్ని సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా అమలుచేస్తామన్నారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గడప వద్దకే పాలన



ములియపుట్టులో సచివాలయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, అరకు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం, చిత్రంలో ఎంపీపీ రాజుబాబు,అధికారులు

ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం

హుకుంపేట: జాతిపిత మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం జగనన్న పాలనతోనే సాధ్యపడిందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో గడప వద్దకే పాలన జరుగుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలోని ములియపుట్టు, భీమవరం, రంగశీల పంచాయతీ కేంద్రాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయ కేంద్రాలను వారు శనివారం ప్రారంభించారు. ముందుగా నాయకులు, స్థానిక పెద్దలతో కలిసి శిలాఫలకలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న గ్రామ సచివాలయ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేనంతగా జగనన్న పాలనలో గడప వద్దకే సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందుతున్నాయన్నారు. అనంతరం రంగశీల రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, అరుకు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం నాయకులతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా గిరిజన రైతులు ఎంతగానో లబ్ధి పొందుతున్నారన్నారు.

అనంతరం ములియపుట్టులో వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా గ్రామ వలంటీర్లను శాలువాతో సన్మానించి, వారి సేవలను అభినందించారు. ఎంపీపీ కూడా రాజుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఒంటుబు శామ్యూల్, జిల్లా కల్చరల్ విభాగ అధ్యక్షుడు దిలీప్‌కుమార్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, వైస్ ఎంపీపీ కొండలరావు, సర్పంచ్‌లు సబ్బరి చంటమ్మ, నైని సన్నిబాబు, అప్పలనాయుడు, రేగం రమేష్, సాంబ, ఎంపీటీసీ సభ్యురాలు సుశీల, పీఆర్ డీఈ ఆర్.రాముమ్, జేఈ సంజీవరావు, నాయకులు ధర్మయ్యదొర, మహేష్, వెంకట్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం



పాడేరు జూనియర్ కళాశాల సెంటర్‌లో పరీక్ష రాసేందుకు ఆర్టీసీ బస్ దిగుతున్న ఇంటర్ విద్యార్థులు

సాక్షి,పాడేరు: జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. జిల్లాలోని 27 పరీక్షా కేంద్రాల పరిధిలో జనరల్ విద్యార్థులు 5,035 మంది హాల్ టికెట్లు పొందగా, 4883 మంది పరీక్షకు హాజరయ్యారు. 152 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సు పరీక్షకు సంబంధించి 1055 మంది హాల్ టికెట్లు పొందగా 1005 మంది పరీక్ష రాశారు. 50 మంది గైర్హాజరైనట్టు అధికారవర్గాలు తెలిపాయి. అరకులోయ, పాడేరు పరీక్షా కేంద్రాలకు కేజీబీవీ, గురుకుల పాఠశాల విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో చేరుకున్నారు. ఇంటర్ పరీక్షలను జిల్లా పరిశీలకులు వినోద్‌బాబు పర్యవేక్షిస్తున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించారు. సీసీ కెమెరాలు, పోలీసు బందోబస్తు, సిట్టింగ్ స్క్వాడ్‌ల పర్యవేక్షణలో ప్రశాంతంగా జరుగుతున్నాయి.

తహసీల్దార్‌గా సుధాకర్ బాధ్యతల స్వీకరణ



అరకులోయ రూరల్: అరకులోయ తహసీల్దార్‌గా సుధాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన సోమేశ్వరరావు పాడేరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏవోగా బదిలీ అయ్యారు. విజయనగరంలో పనిచేస్తున్న సుధాకర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు తహసీల్దార్‌గా ఇక్కడ విధుల్లో చేరారు. అందరి సహకారంతో అన్ని వర్గాలకు మరింత సేవలందిస్తామని ఆయన చెప్పారు.

నేడు వైఎస్సార్‌సీపీ రోడ్ షో

కూనవరం: మండలంలోని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ రోడ్ షో నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే కార్యవర్గ సభ్యులు తెలిపారు. కూనవరం, భీమవరం, నర్సింగపేట, కాచవరం, పోచవరం కాలనీ రోడ్‌షో జరుగుతున్నట్టు తెలిపారు. పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

వీఆర్ పురం: మండలంలో 6న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుల ఆధ్వర్యంలో వీఆర్‌పురం, రేఖపల్లి, పెదమట్టపల్లి, చింతరేగుబల్లిలో జరగనున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని కోరుతూ నాయకులు శనివారం ప్రచారం చేశారు. కన్వీనర్లు సత్తిబాబు, సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, సర్పంచ్‌లు రామారావు, నాయకులు రాజు, నాగేశ్వరరావు జయరాజ్, వెంగళరావు, కాంతారావు, ముత్యాలరావు, తమ్మయ్య, కన్నారావు పాల్గొన్నారు.

వలంటీర్లకు సత్కారం



పెదవలసలో వలంటీర్లను సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ కృష్ణవంశీ తదితరులు

గూడెంకొత్తవీధి: గ్రామ వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమని వారి సేవలు నిరుపమానమని వైస్ ఎంపీపీ ఆనంద్, పెదవలస సర్పంచి కృష్ణవంశీ అన్నారు. పెదవలస సచివాలయం పరిధిలో అవార్డులకు ఎంపికైన వలంటీర్లను శనివారం వారు సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి బాలు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ వినయ్, వీఆర్వో గంగాభవానీ, నాయకులు త్రిమూర్తులు, శ్రీరాములు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన సమ్మక్క సారక్క జాతర



జాతర చివరి రోజు దేవరబాలల దీవెనలు పొందుతున్న భక్తులు

ఎటపాక: మారాయిగూడెంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న సమ్మక్క సారక్క జాతర శనివారం ముగిసింది. గత నెల 27 నుంచి మూడు రాష్ట్రాల సరిహద్దు గ్రామాల గిరిజనులు వేల సంఖ్యలో వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు కూడా సమ్మక్క సారక్కల గద్దెలను దర్శించుకున్నారు. దేవర బాలలు సోడి శాంతమ్మ,అచ్చమ్మలు ఐదురోజులు భక్తులకు దీవెనలు అందించారు.తల్లి దేవతలను తిరిగి గుట్టకు తీసుకువెళ్లడంతో జాతర ముగిసింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జాతరలో ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీని అధికారులు అభినందించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఆటోడ్రైవర్లకు సూచనలిస్తున్న రంపచోడవరం ఆర్టీవో రాజేష్‌కుమార్

రాజవొమ్మంగి: మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని రంపచోడవరం ఆర్టీవో రాజేష్ కుమార్ డ్రైవర్లకు సూచించారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన వారపు సంతలో ట్రాఫిక్ నిబంధనలపై ఆటో, గూడ్స్ ఇతర వాహనాల డ్రైవర్లకు ఆయన అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో తీసుకెళ్లొద్దని హెచ్చరించారు. రికార్డులు లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

బాల్య వివాహాలతో అనర్థం

గంగవరం: కొత్తాడ కేజీబీవీను ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్.లక్ష్మి శనివారం సందర్శించారు. బాల్య వివాహాలు, ఆరోగ్య భద్రత, చైల్డ్ హెల్ప్‌లైన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక ఆరోగ్య సమస్యలుంటాయన్నారు. కిశోర బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రత్యేకాధికారి పద్మావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయలక్ష్మి పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ





ఎటపాక, దుంబ్రిగుడలో ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎంపీపీలు కామేశ్వరి, ఈశ్వరి,జెడ్పీటీసీ తదితరులు

ఎటపాక: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలనలోనే పేదలందరికీ ఇళ్లు మంజూరైనట్టు ఎంపీపీ కాక కామేశ్వరి అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో 14 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల హక్కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కామేశ్వరి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వానికి ఆదరించాలని కోరారు. తహసీల్దార్ పృథ్వీ, ఎంపీడీవో మురళీకృష్ణ, పిచుకలపాడు సర్పంచ్ రాంబాబు, ఈవోపీఆర్డీ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ(అరకులోయటౌన్): మండల కేంద్రంలోని శనివారం జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలకు సంబంధించిన పట్టాలను ఎంపీపీ ఈశ్వరీ, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలనేది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, ఈ మేరకు అందరికీ గృహాలు అందజేస్తున్నారన్నారు. ఎంపీడీవో ఉమా జయ, వైస్ ఎంపీపీలు ఆనందరావు, లలిత, సర్పంచ్ వెంకటరావు, ఎంపీటీసీ సభ్యులు పాపారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ



వాలీబాల్ కిట్లు ఇస్తున్న నాయకుడు కిరణ్‌కుమార్



క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న పార్టీ కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి గంగరాజు

అరకులోయ రూరల్: శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ పిరిబంద గ్రామంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు ఎల్.బి.కిరణ్ కుమార్ సుంకరమెట్ట, కొత్తబల్లుగుడ, మాడగడ, చినలబుడు ప్రాంతాల్లోని యువతకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ యువత చదవుతో పా టు క్రీడల్లోనూ రాణించాలన్నారు. వైస్ సర్పంచ్ ఏల్లేష్, నేతలు గణేష్, అర్జున్, జగదీష్ పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండల కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్(బాబీ), మండల కార్యదర్శి బొడ్డేటి గంగరాజు, పార్టీ కన్వీనర్ సత్తి సత్యనారాయణరెడ్డి తదితరులు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సారా దాడుల్లో ఒకరి అరెస్టు



సారా బట్టి వద్ద రాజవొమ్మంగి సీఐ సన్యాసినాయుడు, ఎస్సై వెంకయ్య

రాజవొమ్మంగి: మండలంలోని బోయపాడు కాలువ గట్టుపై నిర్వహిస్తున్న సారా బట్టీపై సీఐ సన్యాసినాయుడు, ఎస్‌ఐ వెంకయ్య తమ సిబ్బందితో శనివారం దాడి చేసి కోసూరి రామారావు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ దాడిలో 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని, 500 లీటర్ల పులుపుబెల్లం ఊటను ధ్వంసం చేసినట్టు సీఐ చెప్పారు.

సకాలంలో రేషన్ అందించాలి



జీసీసీ బీఎం వెంకటరావుతో మాట్లాడుతున్న ఎంపీపీ కుమారి, సర్పంచ్ సుభద్ర తదితరులు

గూడెంకొత్తవీధి: ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ అందరికీ సకాలంలో అందేలా చర్యలు తీసు కోవాలని ఎంపీపీ బోయిన కుమారి జీసీసీ అధికారులను కోరారు. ఆమె సర్పంచ్ సుభద్ర, పీఏసీఎస్ అధ్యక్షుడు అరుణ్‌తో కలిసి జీసీసీ బ్రాంచ్ మేనేజర్ కోరాబు వెంకటరావును కలిసి పలు విషయాలపై చర్చించారు.వారు మాట్లాడుతూ జీసీసీ గొదాముల్లో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆస్పత్రుల్లో పనుల పరిశీలన

కొయ్యూరు: మండలంలోని రాజేంద్రపాలెం, యూ.చీడిపాలెం, కంఠారం గ్రామాల్లోని ఆస్పత్రిలో నాడు-నేడు కింద చేపడుతున్న అభివృద్ధి పనులను ఆ శాఖ డీఈ, నాణ్యత నియంత్రణ అధికారి సత్యప్రసాద్ శనివారం పరిశీలించారు. ఇందులో భాగంగా ప్రహరీ, భవనం శ్లాబును పనులను పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేపడుతున్నామన్నారు. ఆయన వెంట జేఈ రాము, కృష్ణాదేవిపేట జేఈ ప్రసాద్ ఉన్నారు.

రూ.1.70కోట్ల మేర రైతు భరోసా జమ

వీఆర్ పురం: మండలంలోని రైతుల ఖాతాకు రైతు భరోసా పథకం సొమ్ము జమ అయినట్టు మండల వ్యవసాయ శాఖాధికారి ఎస్.రఘుకుమార్ శనివారం తెలిపారు. మండలంలో అర్హత కలిగిన 2,278 మంది రైతులకు మూడో విడత రైతు భరోసా కింద రూ.1.70 కోట్లు ఆయా రైతుల ఖాతాల్లోకి నగదు జమ అయినట్టు ఆయన చెప్పారు. అలాగే సున్నా వడ్డీ కింద ఆరు మంది రైతులకు రూ. 22,600 మంజూరైందన్నారు.